# నవభూమి హైదరాబాద్

24 జూన్ ,2025 మంగళవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సిఎస్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- రైతు భరోసా విజయోత్సవానికి గ్రాండ్ సన్నాహాలు!
- మంగళవారం సచివాలయం ఎదురుగా రాజీవ్ విగ్రహ ప్రాంగణంలో భారీ సభ
- రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు జమ చేసిన ప్రభుత్వం
- సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల సమక్షంలో విజయోత్సవ సభ
- రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 23 :** రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ సెక్రటేరియట్ ముందు గల రాజీవ్ విగ్రహం ఆవరణ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు , దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవ త్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్,, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ఎస్పీడీసీఎల్ ఎండి ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా పౌరులు ఉద్యమించాలి

- సహజ వనరుల దోపిడీని అడ్డుకున్నందుకే మావోయిస్టులు, గిరిజనుల హత్యలు
- కేంద్ర హింసకర విధానాలపై ఏఐవైఎఫ్ నిరసన
- ఖనిజ సంపద దోపిడీకే నరమేధం? - కార్పొరేట్ల ప్రయోజనాల కోసమేనా?
- ప్రజలు చైతన్యవంతులవ్వాలి - ఏఐవైఎఫ్ నేతల పిలుపు
- మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి: ఆర్టికల్ 21ను గుర్తుచేసిన నేతలు
- రాజ్యభవన్ ముట్టడి: ఏఐవైఎఫ్ కార్యకర్తల అరెస్టులు, పలువురికి గాయాలు
- 'అడవిని, ఆదివాసిని విడదీయలేరు': రాష్టాన్ని వదిలి తరలించే కుట్రలు








**హైదరాబాద్– జూన్23: (నవభూమి ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తా నుండి రాజ్ భవన్ కు ర్యాలీగా వెళుతున్నకార్యకర్తలనుఅడ్డుకుని,పోలీసులుఅక్రమఅరెస్టుచేశారు. తోపులాటలో పలువురు నేతలకు గాయాలు అయ్యాయి. అరెస్ట్ చేసిన నేతలను పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలి మాట్లాడుతూ దండకారణ్యం తుపాకుల గర్జనతో దద్దరిల్లుతున్నదని, మావోయిస్టులతో పాటు గిరిజనుల నెత్తురు ఏరులై పారుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరు నెలలుగా ఏకధాటిగా కొనసాగుతున్న కూంబింగ్ ఆదివాసీ గూడాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నదని, చిన్న అలికిడి జరిగినా, బూట్లచప్పుడు వినిపించినా భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొందని. 'మావోయిస్టు రహిత భారత్' కోసమంటూ చేపట్టిన 'ఆపరేషన్ కగార్' నిజంగా నక్సల్స్ను నిర్మూలించడం కోసమేనా? అదే నిజమైతే ఆదివాసులను అడవుల నుంచి తరిమేయడం దేనికి? యథేచ్ఛగా మానవ హక్కుల్ని ఉల్లంఘిస్తూ చేస్తున్న ఈ మారణ హోమం వెనుక ఉన్న ఉద్దేశమేంటి? ప్రజల్లో ఉద్భవిస్తున్న ఇలాంటి ప్రశ్నలకు కేంద్ర సర్కార్ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎందుకంటే, స్వాతంత్ర్యం వచ్చినప్పటి ప్రభుత్వాలెన్నో మారినా మునుపెన్నడూ లేని విధంగా దేశంలో రాజ్యహింస పెచ్చరిల్లిందని, దీనికి కారణాలేంటని లోతుగా పరిశీలిస్తే, అడవుల్లో మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో ఉన్న ఖనిజ నిక్షేపాలు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అప్పనంగా అటవీ సంపదను దోచి పెట్టేందుకే ఈ నరమేధం. 'ఖనిజ' వేట అందులోభాగమేననివారుఉద్ఘటించారు. ఛత్తీస్ గడ్ లో బొగ్గు, ఇనుము, సున్నపు రాయి, డోలమైట్, బాక్సైట్ నిక్షేపాలకు ప్రసిద్ధి. దేశంలో టిన్ ఖనిజాన్ని ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రం ఇదేనన్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపదపై దేశ బడా కార్పొరేట్ల కన్నుపడిందని, అత్యున్నత స్థాయి గ్రేడ్ ఇనుప ఖనిజం (హెమటైట్) ను వారికి కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం ఒప్పందం కూడా చేసుకుందని వారు తెలిపారు. ఈఏడాది జనవరిలో ఏడువేల ఎకరాల్లో నాలుగు పదమూడవ ఖనిజ బ్లాకుల వేలానికి సిద్ధమైందని, అయితే ఈ ఖనిజ తవ్వకాలతో ఎక్కువ నష్టం జరిగేది అక్కడ నివసించే ఆదివాసులకేనన్నారు. అడవివి, వారిని విడదీసి చూడలేమని,ఈ తెగలను మైదాన ప్రాంతాలకు తరలించేందుకు సర్కార్లు చేయని కుట్రలేదన్నారు.

ఆపరేషన్ కగార్ అంశాన్ని దేశంలోని పౌరులు నిశితంగా అధ్యయనం చేయాలని తెర వెనుక జరుగుతున్న పరిణామాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, దేశ సంపద ప్రజలందరికీ చెందాలే తప్ప బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ లకు కాదని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాస్తున్న నరేంద్రమోదీ విధానాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని వారు తెలిపారుఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్,చేపూరి కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాలక్రిష్ణ, చిలుక రాజ్ శ్రీను, సల్మాన్ బేగ్, శివ కుమార్, మహమూద్, మాజీద్, కొండూరి వెంకటేష్, అశోక్, బిచ్చల శ్రీనివాస్,హేమంత్, నయీమ్, అశోక్,వెంకటేష్, సురేష్, మధు, మధుకర్,శోభన్, వీరన్న, వెంకట్, రజనీకాంత్, నాగేశ్వరరావు, సంజయ్,వర్మ, గణేష్ లతో పాటు 30మంది పాల్గొన్నారు.

# దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**కూకట్ పల్లి, జూన్ 23. (నవ భూమి ప్రతినిధి):** కుటుంబ సమేతంగా తుల్జాపూర్ నుంచి హైదరాబాద్ వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన కూకట్ పల్లి స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన లో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నారాయణగూడకు చెందిన వ్యాపారవేత్త ప్రమోద్‌కుమార్ కుమార్తె కృతికా (30), మనవడు మాధవ్ (3), అల్లుడు అమిత్ కరణ్, అతని తండ్రి మంగళవారం ఉదయం కారులో తుల్జాపూర్ నుంచి హైదరాబాద్ వస్తున్నారు. కూకట్‌పల్లి పిలర్ నెం.761 సమీపంలో వారి కారు అకస్మాత్తుగా బ్రేక్‌డౌన్ కావడంతో వాహనాన్ని ఆపి కిందికి దిగారు. ఇంతలో మియాపూర్ వైపు నుంచి వచ్చిన ఎంహెచ్15 జె డబ్ల్యు 2607 నెంబర్ గల బొలెరో గూడ్స్ వాహనం అతి వేగంగా వచ్చి వారిపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కృతికా అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కుమారుడు మాధవ్, అత్త మామగారు (73) తీవ్రంగా గాయపడగా, కేపీహెచ్‌బీలోని శ్రీ హొలిస్టిక్ ఆసుపత్రికి తరలించారు. కృతికాను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన ఇద్దరినీ మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కూకట్‌పల్లి పోలీసులు కేసు (నంబరు: 826/2025) నమోదు చేసి, సెక్షన్‌లు 105, 125(ఎ) కింద దర్యాప్తు ప్రారంభించారు.

# న్యూజెర్సీలో నూతన ఆశ్రమ ప్రారంభం

- శ్రీ చిన్నజీయర్ స్వామి మంగళ శాసనంతో విలింగ్‌బోరోలో ఆశ్రమ ఆవిష్కరణ
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాధవరం రంగారావు, రోజాదేవిలు





**కూకట్‌పల్లి జూన్ 23( నవభూమి ప్రతినిధి):** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో న్యూజెర్సీ రాష్ట్రంలోని విలింగ్ బోరోలో నూతన ఆశ్రమం ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఆశ్రమ ప్రారంభం అనంతరం సేవాకాలం, తీర్థగోష్టి అనంతరంగా శతపథిష్టి యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ మహత్తరమైన కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నజీయర్ స్వామిజీ నేతృత్వంలో దివ్యప్రబంధ పారాయణం, భజనలు, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వాహించబడాయి. 108 దివ్యదేశాల స్మరణతో యజ్ఞ కార్యాక్రమం శ్రద్ధగా కొనసాగింది. ఈ సందర్భంగా దక్షిణ న్యూజెర్సీలో విశిష్టాద్వైత సంప్రదాయానికి శాశ్వత స్థాపన ఏర్పడిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఆశ్రమానికి తమ నివాళులు అర్పించారు. ఈ యజ్ఞ మహొూత్సవానికి అమెరికా వ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుణ్యావకాశం పొందారు.

# నిజాంపేట్ కార్పొరేషన్‌లో తూ తూ మంత్రంగా ప్రజావాణి





**కుత్బుల్లాపూర్ - జూన్ 23:(నవ భూమి ప్రతినిధి)**నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి అంటే మున్సిపల్ కమిషనర్ వివిధ విభాగాల అధికారులు సమక్షంలో ప్రజల ఫిర్యాదులు తీసుకొని పరిష్కరించే విధంగా నిర్వహించాలి కానీ ఒక వార్డ్ ఆఫీసర్ తో ఆరు బయట చైర్లు వేసి వచ్చిన ఫిర్యాదులు తీసుకొని స్టాంపేసి ఇవ్వడం ఇది ప్రజావాణి అంటారా నిజాంపేట్ కమిషనర్ సమాధానం చెప్పాలి అని ఆకలి సతీష్ డిమాండ్ చేశారు? ఇప్పటికైనా అన్ని విభాగాల అధికారులతో కార్పొరేషన్ హాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజా సమస్యల ఫిర్యాదుల్ని తక్షణమే ప్రజావాణిలో పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

## జెఎన్‌టీయూహెచ్ హెల్త్ సెంటర్లో

# 150 మందికి పైగా రక్తదానం

- ఎస్‌బీఐ స్థాపన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం
- ముఖ్య అతిథులుగా ఉపకులపతి టి. కిషన్ కుమార్ రెడ్డి,
- రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావులు హాజరు
- మానవతా సేవలో ముందున్న విద్యార్థులకు ప్రశంసలు







**కూకట్ పల్లి, జూన్ 23(నవభూమి ప్రతినిధి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 70వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని, జెఎన్‌టీయూహెచ్ క్యాంపస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్లో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. గవర్నమెంట్ నీలోఫర్ హాస్పిటల్ బ్లడ్ సెంటర్, జెఎన్‌టీయూహెచ్ ఎన్‌ఎస్‌ఎస్ సెల్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 150 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం అనేది అత్యున్నత మానవతా సేవ అని, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం విశేషమన్నారు. ఇది వారి వ్యక్తిత్వ వికాసంలోనూ, సామాజిక బాధ్యత వికాసంలోనూ కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. జెఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మానవీయత, అనుబంధ భావం పెరుగుతాయన్నారు. రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాన్ని కాపాడినట్టే అని అన్నారు. వైద్య ప్రమాణాలకు అనుగుణంగా శిబిరాన్ని నిర్వహించేందుకు విశ్వవిద్యాలయ వైద్య బృందం పర్యవేక్షణ నిర్వహించింది. రక్తదానం అనంతరం ప్రతి దాతకు ఎన్‌ఎస్‌ఎస్ తరఫున ప్రశంసాపత్రం, ఎస్‌బీఐ తరఫున రూ.500 విలువైన గిఫ్ట్ వౌచర్ అందజేశారు. ఈ శిబిరానికి ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. శోభా రాణి గారు సమన్వయకర్తగా వ్యవహరించగా...వాలంటీర్లు, విద్యార్థులు, ఎస్‌బీఐ సిబ్బంది, ఇతర సిబ్బంది సమిష్టిగా శిబిర విజయవంతానికి కృషి చేశారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి..భూకబ్జాదారులపై పీడీ యాక్ట్ పెట్టాలి :ప్రజా సంఘాల డిమాండ్



**కుత్బుల్లాపూర్ - జూన్ 23:(నవభూమి ప్రతినిధి)**జగద్గిరిగుట్ట సర్వే నెంబర్ 348/1గాజుల రామారంసర్వే నెంబర్ 335 3%శీ%7 ప్రభుత్వ భూముల్లో భూ కబ్జాదారులు విచ్చలవిడిగా ప్రభుత్వ భూమిని ప్లాట్లుగాచేసి నిరుపేద ప్రజలకు మోసం చేసి 15లక్షలకు ఒక ప్లాటుగావిక్రయిస్తున్నారని భూకబ్జాదారులపై పీడీ యాక్ట్ పెట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని నిరుపేదలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలని అఖిల భారత రాష్ట్ర దళిత సేన జాతీయ ఓబీసీ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, అఖిలభారత దళితసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బూదాలఅమర్, బాబు అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అభిజే జేమ్స్ రాష్ట్రీయ దళిత సేన జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్దన్ బృందం మల్కాజ్గిరి డివిజనల్ అధికారి ఆర్డీవో శ్యాం ప్రసాద్ గారికి భూ కబ్జాల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతిపత్రం ఇచ్చారు

# పెళ్లైన 2 నెలలకే నవవధువు ఆత్మహత్య



**ఖమ్మం-నవభూమి:** ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన, వివాహ బంధాల్లో పెరుగుతున్న వేధింపులు.. వాటి దుష్పరిణామాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. పెళ్లైన కేవలం రెండు నెలల్లోనే.. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన ఒక యువతి... భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. కేపీహెచ్‌బీ ఎస్సై లింగం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, సాలె బంజరకు చెందిన మాలోతు శ్రీను, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె 19 ఏళ్ల పూజిత. ఆమెకు ఏప్రిల్ 16న, ఇంటి సమీపంలో నివసించే జాటోతు శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో ఉన్న ఒక ప్రసిద్ధ జ్యువెలరీ షోరూంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ, టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలో నివాసం ఉంటున్నాడు. పూజిత జీవితంలో వివాదం చోటు చేసుకోవడానికి ఒక చిన్న వీడియో క్లిప్పింగ్ కారణమైంది. పెళ్లైన కొద్ది రోజుల తర్వాత, ఆమె పుట్టింట్లో ఉన్న సమయంలో, బంధువులతో కలిసి కూల్‌డ్రింక్ తాగింది. ఈ దృశ్యాన్ని శ్రీనివాస్ సోదరుడు, అతని అల్లుడు వీడియో తీసి, వాట్సాప్ ద్వారా శ్రీనివాస్‌కు పంపారు. ఈ వీడియోను చూసిన శ్రీనివాస్, తమ కుటుంబానికి పడని(శత్రువులు) వ్యక్తులతో పూజిత కూల్‌డ్రింక్ తాగడమేంటని ఆమెను వేధించడం ప్రారంభించాడు. వివాహం తర్వాత నూతన వధువుకు సరైన స్వేచ్ఛ, గౌరవం దక్కకపోవడాన్ని ఇది స్పష్టం చేస్తుంది. ఈ చిన్నపాటి అంశాన్ని అడ్డం పెట్టుకుని, శ్రీనివాస్ పూజితను నిరంతరం శారీరకంగా, మానసికంగా హింసించినట్లు తెలుస్తోంది. వేధింపులు రోజురోజుకూ తీవ్రమవడంతో.. పూజిత తీవ్ర మనస్థాపానికి, ఒత్తిడికి గురైంది. భర్త, అతని కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న నిరంతర నిందలు, హింసను తట్టుకోలేక ఆమె విలవిల్లాడిపోయింది. శనివారం రాత్రి శ్రీనివాస్ ఇంటికి తిరిగి వచ్చేసరికి, పూజిత ఇంట్లో ఉరివేసుకొని కనిపించింది. ఈ దృశ్యం చూసి షాక్‌కు గురైన శ్రీనివాస్, ఆమెను కిందికి దించి, వెంటనే తన కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించాడు. పూజిత మృతి వార్త తెలిసిన వెంటనే, ఆమె తల్లిదండ్రులు మాలోతు శ్రీను, నాగమణి, ఇతర కుటుంబ సభ్యులు సుమారు 20 మంది హుటాహుటిన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన తమ ఏకైక మనుమరాలు ఇక లేదని తెలిసి పూజిత నానమ్మ గుండెలవిసేలా రోదించడం అక్కడి వాతావరణాన్ని విషాదమయం చేసింది. పూజిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. కేపీహెచ్‌బీ పోలీసులు వెంటనే స్పందించారు. శ్రీనివాస్‌తో పాటు, అతని కుటుంబ సభ్యులు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో న్యాయం జరగాలని పూజిత కుటుంబ సభ్యులు, పలు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వైవాహిక బంధాల్లో గృహ హింస, వేధింపులను అరికట్టడానికి సామాజిక అవగాహన, కఠిన చట్టాల అమలు ఎంత అవసరమో ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది.

# హనుమంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేతల హెచ్చరిక

- ◆ వెంకటేశ్వర గుడి వద్ద లక్షరూపాయలు తీసుకుంది నువ్వు కాదా
- ◆ హైడ్రా నోటీసులూ వేసి.. హనుమంత్ ప్రారంభం ఎందుకు?
- ◆ వెంకటేశ్వర గుడి వద్ద లక్ష రూపాయలు తీసుకున్నావా?
- ◆ కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ నేతల తీవ్ర ఆగ్రహం
- ◆ "ఇంకా మాట్లాడితే నియోజకవర్గంలో తిరగలేరు" - హెచ్చరిక
- ◆ సోనియా కాలనీ - చెరువు కబ్జాలపై కౌంటర్
- ◆ 2 వేల ఓట్ల వార్డులో భార్య ఓడిపోవడం నీ స్థాయి



**కుత్బుల్లాపూర్ - జూన్ 23:(నవభూమి ప్రతినిధి)**నిరాధార ఆరోపణలతో బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పట్ల కొందరు నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడాన్ని ఖండిస్తూ ఈరోజు చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా ప్రకటన సమావేశానికి జగద్గిరిగుట్ట డివిజన్ ప్రాంతానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొని కాంగ్రెస్ నాయకుల మాటలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన చోటా మోటా నాయకులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. జగద్గిరిగుట్టలో ఒక నిర్మాణానికి జనవరి 18న హైడ్రా నోటీసులు ఇస్తే, సరిగ్గా రెండు రోజుల తర్వాత జనవరి 20వ తేదీన హన్మంత్ రెడ్డి అదే నిర్మాణాన్ని ప్రారంభించారు. దీనికి సమాధానం చెప్పాలి. జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన కొందరు లోకల్ లీడర్లు తమ నాయకుల మెప్పు కోసం అవివేకంతో మాట్లాడుతున్నారు. మా నాయకుని పై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడండి. వెంకటేశ్వర స్వామి గుడి వద్ద లక్ష రూపాయలు తీసుకుంది నువ్వు కాదా? మావద్ద ఎవిడెన్స్ ఉన్నాయి. త్వరలోనేబయటపెడతాం. మీలాగా అమ్ముడు పోయే లీడర్ మా ఎమ్మెల్యే కాదు. 2014లో మనందరం కలిసి పోయే కదా టిఆర్ఎస్ పార్టీలో చేరింది. ఐదేళ్లు ఏమి చేసినవో నువ్వు ఇన్చార్జిగా ఉండి తెలవదా మాకు. మేము నోరిప్పి మాట్లాడితే నీవు నియోజకవర్గంలో తిరగలేవు. హనుమంత్ రెడ్డి అని రెస్పెక్ట్ ఇస్తున్నాం. ఆ రెస్పెక్ట్ నిలబెట్టుకో. సోషల్ మీడియాలో వైరల్ కావాలని ఇష్టం వచ్చినట్లు మా ఎమ్మెల్యే పై మాట్లాడితే ఊరుకునేదే లేదు. నువ్వు ప్రజలకు మంచి చేయాలనుకుంటే మా ఎమ్మెల్యే గారిలా ప్రజా క్షేత్రం [illegible] నేర్పిస్తాం. ప్రజల దగ్గరకు ఎలా వెళ్లాలి, ప్రజల సంక్షేమం కోసం ఎలా పనిచేయాలి. మా నాయకులు కెపి.వివేకానంద్ ఒట్టిగనే మూడు సార్లు ఎమ్మెల్యే కాలేదు. మీలా ఆ పార్టీలోకి ఏ పార్టీలోకి చేంజ్ కాలేదు. నువ్వు ఏ పార్టీలో సక్కగా ఉన్నవ్ నీ వెంబడి ఉన్నది కాంగ్రెస్ పార్టీకార్యకర్తలనినీవనుకుంటున్నావా..? వాళ్లు నీ జీతగాళ్లు, నీ జీతగాళ్లను నోరు అదుపపెట్టుకొనిమాట్లాడమను. నువ్వే కదా 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మా నాయకులు కెపి.వివేకానంద్ గారిని పార్టీలోకి ఆహ్వానించింది. ఎమ్మెల్యే ని మంచోడనిపార్టీలోకిఆహ్వానించినప్పుడు తెలివి లేదా.. వంద మాటలు మాట్లాడుతుర్రు, నువ్వు, ఈ కార్యకర్తలు. మీరు చేసే చిల్లర రాజకీయాలు, చిల్లర మాటలను కౌంటర్ ఇద్దామన్న ప్రతీసారి మా నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అడ్డుకుంటున్నరు.

ఇక ఆగే ప్రసక్తే లేదు. మరో రెండు రోజుల్లో నేనేంటో చూపిస్తాం. 18 నెలల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా, చెరువులు కబ్జా అయితుంటే ఏం చేస్తుర్రు. అసలు కబ్జాలు చేసే మీకు కబ్జాలపై మాట్లాడే అర్హత లేదు. మీ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే చెరువుల కబ్జాలకు పాల్పడుతూ కబ్జాల కాలనీకి సోనియమ్మ పేరుపెట్టడం అనేది చూస్తుంటే దొంగే, దొంగ దొంగ అన్నట్టుగా ఉంది. మీ నాయకులు పెద్ద వకీల్ చదువుకున్నడు కదా. ప్రోటోకాల్ తెలియదా. రెండు వేల ఓట్లు ఉన్న ఒక వార్డులో తన భార్యను గెలిపించుకోలేని అసమర్థ నాయకుడు మీ నాయకుడు. నువ్వో డివిజన్ నాయకుడివి, ఆయనో నియోజకవర్గ నాయకుడు. ఈ పత్రిక ప్రకటన సమావేశంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణు యాదవ్, బిఎస్ఆర్ నాని, అజమ్, త్రివేణి, మనోజ్, ఖయ్యుం, సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూంలు వెంటనే కేటాయించాలి: సీపీఐ డిమాండ్

## నిజాంపేట్ కార్మికుల కోసం పాలబిందెల శ్రీనివాస్ వినతిపత్రం



**కుత్బుల్లాపూర్ - జూన్ 23:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేస్తున్న కార్మికులకు డబుల్ బెదురూమ్లు ఇవ్వాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో నిర్వహించిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరంవారుమాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే మున్సిపల్ సిబ్బందికి స్థానికంగా వున్న డబుల్ బెదురూమ్లో కేటాయింపుల సమయంలో ఇల్లు లేని పేద కార్మికులకు డబుల్ బెదురూమ్లు ఇవ్వలని వారు డిమైండు చేశారు. అలాగే అర్హులైన పేద ప్రజలకు ఇవ్వాల్ని వారు కోరారు. కనుక వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెదురూమ్లు కేటాయించాలని లేని పక్షం ఖాళీగా వున్న డబుల్ బెదురూమ్లనుపేదప్రజలకుపంచ ంతాముఅనిహెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు కె. మల్లయ్య బి. కుమార్, రామ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్ రగడ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్





**కుత్బుల్లాపూర్- జూన్ 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్‌కు తిలోదకాలిస్తున్న ఘటనలు విచారకరం. ప్రజలతో నేరుగా సంబంధమున్న ప్రజాప్రతినిధులను పక్కనబెట్టి, అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అధికారుల సహకారంతో స్వయంగా ప్రారంభోత్సవాలు నిర్వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే చర్యగా మేము ఖండిస్తున్నాం అని,ప్రజలే ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను అవమానించటం, తీవ్రంగా ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నిజాంపేట్, గాజులు రామారా%శీ% కమిషనర్లు సహా సంబంధిత అధికారులపై విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మున్సిబుపల్ చట్టం ప్రోటోకాల్ ప్రకారం %–%ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా నిర్వహించే విధంగా స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నమ్మకం ఉన్న ప్రతి పౌరుడి ఆవేదన అని, ఈ విధంగా ప్రోటోకాల్ లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు/నాయకుల పనుల ప్రారంభోత్సవాలపై జిల్లా అడిషనల్ కలెక్టర్కి ఆకుల సతీష్ బృందం తరఫున అధికారికంగా ఫిర్యాదు చేయడమే కాకుండా నిజాంపేట్ దుండిగల్ కొంపల్లి మరియు జిహెచ్ఎంసి కమిషనర్లకు ప్రోటోకాల్ ప్రకారం పనుల ప్రారంభోత్సవాలు జరిగే లాగా చూడాలని ఉత్తర్వులు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, చందు, ఫిబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలే ప్రమాదానికి మూలం

## వెంటనే విద్యుత్ స్తంభాలు పక్కకు మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్- జూన్ 23:(నవభూమి ప్రతినిధి:**ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలి: విద్యుత్ అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ - జూన్ 23:(నవభూమి ప్రతినిధి)గాజుల రామారం డివిజన్ గాజుల రామారం గ్రామ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు అత్యంత కీలకమని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా లతో పాటు గాజుల రామారం చౌరస్తాలను అభివృద్ధి పరిచామని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన విద్యుత్ అధికారులను రోడ్డుపక్కకుస్తంభాలనుమార్చకపోవడంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉండిఅనేకప్రమాదాలకుకారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.లక్ష్మణ్, పి.యాదగిరి యాదవ్, పెంటయ్య, శివయ్య, గోవర్ధన్, సురేష్,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి దోహదం.. ప్రగతి రథ చక్రం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్- జూన్ 23:(నవభూమి ప్రతినిధి)**గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి బాలా నగర్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అభివృద్ధికి దోహదం, ప్రగతిరథ ఛక్రమని, పేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 7:00 గంటలకు, 8:30 గంటలకు తిరిగి సాయంత్రం 4:00 గంటలకు, 5:00 గంటలకు బయల్దేరి వెళ్ళే ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వాసులు, సమీప కాలనీల వాసులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాధుల వేణు, సలహాదారులు సాజిద్, ఖాసీం, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలి, కోశాధికారి బింగి యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నాయకురాలు మామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలకు తక్షణ పరిష్కారం కోరిన అదనపు కలెక్టర్

- ధరఖాస్తులపై జాప్యం లేకుండా స్పందించాలంటూ అధికారులకు ఆదేశాలు
- రైతు భరోసాతో రైతుల ముఖాల్లో ఆనందం
- మేడ్చల్ జిల్లాలో 5116 మంది రైతులకు రూ. 4.61 కోట్లు జమ





**మేడ్చల్- (నవభూమిబ్యూరో )** మేడ్చల్ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలోస్వీకరించినధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి కలెక్టరు (117) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని,వారినమ్మకాన్నినిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులనువెంటనపరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా

రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. సోమవారం వరకు రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 5116 మంది రైతుల ఖాతాల్లో 4.61 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉ తా ్ప ద ́ క ́ త ́ న ు పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము మేడ్చల్-మల్కాజిరి జిల్ల2025-26 విద్యసంవత్సరమునకు గిరిజన బాల బాలికలకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ బిఎంఎస్లో ప్రవేశించుటకు 35 సీట్లు మేడ్చల్ మల్కాజిరి జిల్లాకు మంజూరు చేయడం జరిగిందీ. అందులో 3వ తరగతులో (17) సీట్లు, 5వ తరగతి లో (9) సీట్లు, 8వ తరగతిలో (9) సీట్లు కేటాయించడం జరిగింది. గిరిజన తెగలకు చెందిన లంబా డా, ఏరుకుల ఇతర ఉప- కులాలకు చెందిన విద్యార్థిని/విద్యార్థులకు దరఖాస్తు చేసుకోగలరని కోరనైనది. దరఖాస్తు చేసుకొనుటకుచివరితేదీ27.06.2025, సాయంత్రము 5:00 గంటల వరకు, దరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, %ూ%-30, జిల్లా అధికారుల సమీకృత కార్యాలయము, అంతాయపల్లి గ్రామము, శామీర్ పెట్ మండలము, మేడ్చల్-మల్కాజిరి జిల్లా నందు దరఖాస్తుచేసుకొనుటకుతేదీ:17.6.2025 నుండి 27.06.2025 వరకు పొడిగించబడినది. కావున దరఖాస్తు ఉచితముగా పొందగలరు, అట్టి దరఖాస్తుతో పాటు కావలిసిన ధ్రువీకరణ పత్రములు కులము, ఆదాయము, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికెట్ మరియు (02) పాస్ పోర్ట్ సైజుఫోటోలలేటెస్ట్)తసమర్పించగలరు. అర్హులైన గిరిజన విద్యార్థిని / విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోగలరని దరఖాస్తు చేసుకొనుటకు తేదీ: 17.6.2025నుండి27.06.2025 వరకు పొడిగించబడినది, తరువాత అందిన దరఖాస్తులుస్వీకరించబడవు. వివరములకుఫోన్లోసంప్రదించాలని9959159629.కోరారు.

# నిజాంపేటలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలి దివాస్ వేడుకలు





**కుత్బుల్లాపూర్ - జూన్ 23:(నవభూమి ప్రతినిధి)**భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలి దివస్ సందర్భంగా ఈరోజు నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ నిజాంపేటలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలోఆ మహనీయుడి సేవలను గుర్తు చేసుకుంటూ అతని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది తర్వాత అతని సేవలను గుర్తు చేసుకుంటూ మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ సి మోర్చా అధికార ప్రతినిధి దాస్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి సచిన్,పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా సెక్రెటరీ రవి యాదవ్, జిల్లా బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్ ,నిజాంపేట సెక్రెటరీ కౌశిక్ నాయుడు, ఓబిసి మూర్చ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వేణు, ఈశ్వరరావు, బీజేవైఎం రఘు, ఇతర నాయకులు కార్యకర్తలు నిజాంపేట ప్రజలు పాల్గొన్నారు.

# మచ్చ బొల్లారం హరిజన బస్తీ సమస్య పరిష్కరిస్తాం



**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి, జూన్ 23:** హరిజన్ బస్తీ, మచబొలారం పోచమ్మ ఆలయం సమీపంలో నివాసితులు తమ ప్రాంతంలో ఇటీవల మంజూరు చేసిన భూగర్భ డ్రైనేజీ లైన్ పునర్నిర్మాణానికి కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కృషి చేయటం పట్ల అంబేద్కర్ కాలేజ్ కోసం బస్తి వాసులు అభినందనలు తెలిపారు. సోమవారం రాజ్ జితేంద్రనాథ్ ను అర్జున బస్తివాసులు తన నివాసంలో మర్యాదపూర్వం కలిశారు. ఇది చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మరియు కీలకమైన పౌర సమస్య అని వారు అంగీకరించారు.దీనికి ప్రతిస్పందనగా, సాంకేతిక అనుమతులు మరియు టెండర్లు వీలైనంత త్వరగా పూర్తయిన తర్వాత వారి ప్రాంతంలో నిరంతర డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి పనిని యుద్ధ ప్రాతిపదికన చేపడతామని రాజ్ జితేంద్రనాథ్ వారికి హామీ ఇచ్చారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**కుత్బుల్లాపూర్ - జూన్ 23:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ పరిధీలోని 23,వ డివిజన్ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కాలనీ లోని పలు సమస్యలను వివరించడం జరిగింది దీనికి కెఎస్ ఆర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాస్, మండలపు రమేష్, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సబిత



**ఘట్కేసర్- జూన్ 23:(నవభూమి ప్రతినిధి)**మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ కావటివెంకటేష్ నిద్రలోనే గుండెపోటుతో మరణించడం వల్ల ఆ కుటుంబం వీధిన పడిందని రాష్ట్ర ప్రభుత్వం ఆ డ్రైవర్ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సబితా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఆయన మృతదేహంపై సిఐటియు జండా కప్పి ఒక నిమిషం మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ ఒక డ్రైవర్ గా పనిచేసుకొని బతుకే నిరుపేద కుటుంబం అని ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని కుటుంబానికి ఏది లేదని చెప్పారు పిల్లలు వివాహానికి సిద్ధంగా ఉన్న కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి డ్రైవర్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు శ్రీ గట్టు మైసమ్మ గూడ్స్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు తరఫున కార్మికులు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలోచెరుకు శ్రీకాంత్ గౌడ్ నడికుడి శరవంద లిపలా కృష్ణారెడ్డమంచాల మల్లేష్ కడమంచి యాదగిరికంకటి గణేష్ బూడిద స్వామి మాటూరు గోవర్ధనగడిల జయంత్ రెడ్డి బుర్ర బిక్షపతి చిన్నచింతపల్లి వెంకటేశ్వర్ కోట్ల కుమారస్వామి మధుగాని దశరథ చిక్కుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కే నగర్‌లో రూ. 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**మల్కాజిగిరి: నవభూమి ప్రతినిధి :**మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్ కే నగర్ లో దాదాపు 40 లక్షల రూపాయలతో చెప్పనున్న సీసీ రోడ్డు పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఏ. ఈ నవీన్, రమేష్, వాటర్ వర్క్స్ మురళి, వసంత, కాలనీ వాసులు ప్రభాకర్ శాస్త్రీ , హరినాథ్, పుల్లా రావు, సంపత్,వేణు, ప్రకాశ్ గణేశన్, శాస్త్రీ,సంపత్, మల్లేష్ బీజేపీ నాయకులు శ్రీధర్, హరీష్, నందు యాదవ్, సూరజ్ సింగ్, నాని, శ్రీనివాస్, వేణు యాదవ్ సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

**కూకట్‌పల్లి, జూన్ 23(నవభూమి ప్రతినిధి):** నిరుద్యోగ మహిళలకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని లైటిహౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ చేపట్టింది. రాష్ట్ర మహిళా కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో కూకట్‌పల్లి నవోదయ కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో ఈ శిక్షణ అందించనున్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలున్న మహిళలు ఈ శిక్షణకు అర్హులు గా పేర్కొన్నారు. శిక్షణా కోర్సులు..ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, ట్యాలీ, డిజిటల్ మార్కెటింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులలో శిక్షణ అందనుంది. రిజిస్ట్రేషన్ జూన్ 20 న చేసుకోవాలని, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం, నవోదయ కాలనీ, కూకట్‌పల్లి,
వివరాలకు 81794 16784, 76600 22508 సంప్రదించగలరని తెలిపారు.

### దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు

## డా.శ్యామప్రసాద్ ముఖర్జీ:గోనె శ్రీకాంత్



**ఉప్పల్ -నవ భూమి :**బిజెపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం చిల్కానగర్ చౌరస్తాలో నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ సమైక్యత యజ్ఞంలో సమిధ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప మహోనీయుడు దేశంలో జాతీయ భావాలు కలిగిన హిందుత్వవాద రాజకీయ పార్టీని స్థాపించిన వ్యక్తి జనసంఘ్ వ్యవస్థాపకులు దేశంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తూ వారు జనసంఘ్ ను స్థాపించారు. తర్వాత జనసంఘ్ రూపతరం చెంది భారతీయ జనతా పార్టీ గా ఆవరించిది. కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఏక్ దేశమే దో ప్రధాన్, దో నిషాన్, దో విధన్ నహీ ఛలేగా.. నహీ ఛలేగా... అంటూ ఉద్యమం చేశారు. ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు ఉండకూడదని చలో కాశ్మీర్ పేరిట ఉద్యమం నిర్వహించి కాశ్మీర్ లో జాతీయ పతాకాన్ని ఏగురవేసే క్రమంలో వారు బలిదానం కావడం జరిగింది. దేశంకోసం ప్రాణాలర్పించిన నిజమైన దేశభక్తుడికి నివాళులర్పిద్దాం... వారిని మనమందరం స్మరించుకుంటూ... వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాయల సతీష్, తన్నీరు కొండల్ రావు, పిట్ల శ్రీనివాస్, సీకూరి కృష్ణ ముదిరాజ్, పోలోజు శ్రీనివాస్ చారి, పెరుమాళ్ శివ కుమార్, నాంపల్లి అశోక్ ప్రజాపతి, పోనబోయిన సుధాకర్, సుమన్ నాయక్,తమ్మల సాయి కుమార్,సాహు,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ శాఖ

# నూతన కమిటీ ఎన్నిక



**ఉప్పల్-నవ భూమి:**బిజెపి ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం సాయంత్రం డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో డివిజన్ సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ వెద్యుల వీరారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నూతనంగా భాధ్యతలు తీసుకుంటున్న వారు పార్టీ సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి,నిజాయితీతో క్రమశిక్షణతో పనిచేయాలని రాష్ట్ర, జిల్లా పార్టీ ఇచ్చే కార్యక్రమాలను తూచ తప్పకుండా నిర్వహించాలని సహచర కార్యకర్తలను కలుపుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి మాట్లాడుతూ అన్ని విధాలుగా ఆలోచించి అని వర్గాల వారికి అవకాశం ఉండేవిధంగా డివిజన్ పరిధిలోని కాలనీల నుంచి ప్రాతినిధ్యం ఇవ్వాలని కమిటీ ఎన్నికను అన్ని కోణాలలో చూసుకోని మొదటగా నూతన కార్యవర్గంలో కొంతమంది నాయకులకు అవకాశం కల్పించడం జరిగింది. ఇంకా డివిజన్ పరిధిలో పలు భాధ్యతలు ఉన్నాయి.పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి అన్నారు.నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిలుగా తన్నీరు కొండల్ రావు, పెరుమాళ్ శివ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్,పారుపాటి రాంరెడ్డి,బోధనం అశ్వన్ కుమార్, దొంతి ప్రభావతి ఎన్నికయ్యారు. సెక్రటరీలుగా మడిపడిగే శ్రీనివాస్,పోలోజు శ్రీనివాస్ చారి,గంజి శ్రీకాంత్,బి. శ్రీరాములు యాదవ్, సింగం కవిత ఎన్నికయ్యారు. కోశాధికారిగా నెల్లూరి మల్లికార్జున్ శర్మ ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ ఆడెపు అంజయ్య, ఆరగంటి రాజేష్,కావాలి నర్సింహ్మా,బొమ్మ రమేష్, మాధవేని మమత, గుర్రాల మల్లేష్,సీకూరి కృష్ణ ముదిరాజ్,సుమన్ నాయక్, కాసుల రామకృష్ణ గౌడ్, కొప్పులలో శేఖర్,పాస్తం సురేష్,నాంపల్లి అశోక్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, పోనబోయిన సుధాకర్, చిన్నబోయిన అనిల్,మైదం సిద్ధిరాజు,బి.రామరాజు, వేంకటేష్ యాదవ్,కొట్టం ఉపేందర్ రెడ్డి,రాంపే కవిత, శ్యామల,జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటిని కలిసిన సిద్ధి వినాయక ప్రాపర్టీస్ యాజమాన్యం

### మంత్రిని సన్మానించిన సిద్ధి వినాయక ప్రాపర్టీస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి





**ఇబ్రహీంపట్నం, జూన్ 23 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ డెవలపర్స్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో పశుసంవర్ధక శాఖ సంబంధించిన సమస్యలు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, మందులు, పాడి పరిశ్రమ పోషణ పెంపు ప్రోత్సాహం లాంటి తదితరులు అంశాలను చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాయలోనే పశువుల పోషణ మందులు సబ్సిడీ పశుక్రాంతి లాంటి కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా నిలిచారని మరో మారు పశుక్రాంతి లాంటి కార్యక్రమం చేపట్టాలని శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ డెవలపర్స్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ డెవలపర్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి జైపాల్ నాయక్, మార్కెటింగ్ చీఫ్ తన్య, సుజాత రాయ్, యాదగిరి, జవహర్ లాల్, విజయ్, భారత్, సుమన్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## బీరప్ప గడ్డ రేషన్ షాప్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవ భూమి :**ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ,బీరప్ప ఆలయం ఎదురుగా ఉన్న జాతీయ ఉత్పత్తి పౌరసరఫరాల పంపిణీ కేంద్రం షాప్ నంబర్ 3302007 షాప్ ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.అనంతరం అక్కడ ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సన్నబియ్యం సక్రమంగా సరఫరా చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవడం జరిగింది.రేషన్ షాప్ లో ఉన్న సన్న బియ్యాన్ని పరిశీలించారు,రేషన్ షాప్ ఓనర్ కి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని నిర్ణీత సమయంలో సన్న బియ్యం పంపిణీ జరగాలని ఆదేశించడం జరిగింది,ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,బంటి గౌడ్, గొరిగి మల్లేష్,కొండ్రు హనుమంతు,నిరంజన్,రామ్ రెడ్డి,ఐలేష్ యాదవ్, బర్ల కృష్ణ, పాల్గొన్నారు.

## బోనాల పండుగకు నిధులు పెంచండి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం



**ఉప్పల్ -నవభూమి:**ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాల్లో ప్రతి ఏటా బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గుడి లకు మంజూరు చేసే అమౌంట్ నీ పెంచాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా మరియు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు తప్పకుండా పెంచుతాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు కళాశాలలో తెలుగు కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

**తెలుగు యూనివర్సిటీ, జూన్ 23.** అబిడ్స్ బొగ్గులకుంటలో గల తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల(సాయంత్రం)లో వివిధ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాషా సాహిత్యాలలో 1965 నుండి విశేష కృషి చేస్తున్న పరిషత్ పిడిసి(ప్రీ డిగ్రీ కోర్సు), బి ఏ (లాంగ్వేజెస్), కోర్సులు కొనసాగుతున్నాయని అన్నారు.
పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పిడిసి కోర్సుకు అర్హులని వెల్లడించారు. ఇంటర్ పూర్తి చేసిన వారు బిఏ లో డిగ్రీ ఆన్‌లైన్ పద్ధతి(దోస్త్) ద్వారా ప్రవేశం పొందాలన్నారు. తెలుగు ద్వితీయ భాషగా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఎఏ కోర్సుకు అర్హులని వెల్లడించారు. ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నత చదువులు పూర్తి చేయాలనుకునే వారికి సాయంత్రం 5 గంటల నుండి 9వరకు జరగనున్న తరగతులకు హాజరు కావచ్చని అన్నారు.

# రైతుకు భరోసా: రేవంతన్న





**హైదరాబాద్‌ఃజూన్ 23(నవభూమి ప్రతినిధి):** సాగులో ఉన్న ప్రతి గుంటకు రైతుభరోసా నిధులు జమ చేస్తున్నట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు 67.01 లక్షల మంది రైతుల ఖాతాలలోకి రూ. 8284.66 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్టు, ఎకరాలతో సంబంధం లేకుండా సాగులో ఉన్న మిగతా భూములకు కూడా రైతుభరోసా నిధుల ప్రక్రియను రేపటి వరకు పూర్తి చేస్తామని మంత్రి అన్నారు.

రైతుకు భరోసా ు రేవంతన్న అనేలా ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లోనే వానాకాలం రైతుభరోసా ప్రక్రియను పూర్తి చేసి, రైతులపై తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు. జూన్ 16 న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకున్న రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రెండు ఎకరాల వరకు 2349.83 కోట్లు, రెండో రోజు 3 ఎకరాల వరకు 3901.73 కోట్లు, మూడో రోజు 4 ఎకరాల వరకు 5215.26 కోట్లు, నాలుగో రోజు 5 ఎకరాల వరకు 6404.70 ఎకరాలు, ఐదో రోజు 7 ఎకరాల వరకు 7310.59 కోట్లు, ఆరో రోజు 9 ఎకరాల వరకు 7770.83 కోట్లు, ఏడో రోజు 15 ఎకరాల వరకు 8284.66 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు.

ఇంత తక్కువ రోజుల్లోనే రైతుభరోసా నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారి అని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న కూడా రైతు సంక్షేమంలో ఎలాంటి రాజీ పడకుండా వానాకాలం రైతుభరోసా పథకాన్ని పూర్తిచేసిన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆనందంలో మునిగిపోయారని, ఇంతకు ముందు 2 నుండి 4 నెలల సమయం పట్టేదని, కాని రేవంత్ ప్రభుత్వం కేవలం 9 రోజులలోనే పూర్తి చేసిందని రైతులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఇంతకుముందు రైతు రుణమాఫీ కూడా చెప్పినట్టుగానే ఆగస్టు 15 లోగా పూర్తి చేశామని ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తుచేశారు.

అంతేకాకుండా దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయనివిధంగా సన్నలకు మద్ధతు ధరపై 500 బోనస్ ప్రకటించడం జరిగిందని, తద్వారా అదనంగా 2 వేల కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారన్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్న, కొనకపోయినా... మార్క్ ఫెడ్ ద్వారా పండిన ప్రతి పంటను తమ ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని మంత్రిగారు అన్నారు. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని, మంచి పంటలు పండించుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు . ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, కానీ ఇవేమి కనబడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఇప్పటికైనా మా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి ధురుద్దేశంతో చేసే విమర్శలు మానుకోవాలని, రైతులకు మేలు చేసే ఆలోచనలతో ముందుకురావాలని హితవు పలికారు. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని, అందుకనుగుణంగానే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేమందరం కలిసి పనిచేస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏ మాత్రం మారదని మంత్రిగారు తెలియజేశారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా రైతుభరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లోనే పూర్తి చేసిన సందర్భంగా, సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రైతుపండగ కార్యక్రమంలో సాయంత్రం 6 గంటలకు రైతులను ఉద్దేశించి గౌరవ ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రికి కృతజతపూర్వకంగా ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి వారి వారి నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో పెద్దఎత్తున పాల్గొని ఈ రైతుపండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా

### రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారి ప్రజాప్రభుత్వం సాధించిన ఘనత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 23:**రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని గాంధీ భవన్ లో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేన్నట్లుగా కేవలం 9 రోజుల్లోనే.. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం రైతులకు అందించింది అని చెప్పారు. అందులో మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్ సిలండర్, పేదలకు సన్నబియ్యం వంటి పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.వీటితో పాటుగా ఎవరూ ఊహిచనంత పెద్ద స్థాయిలో రైతు భరోసాను ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగా ఈ సీజన్ మొదలు కాగానే ఎకరాకు గతంలో రూ. 10 వేలుంటే.. మనం రెండువేలు జోడించి.. రూ. 12 వేలు ఇవ్వడం జరిగింది. కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది. గతంలో 5.. 10 ఎకరాలకు మాత్రమే అని పరిమితులు ఉండేదన్నారు. మన ప్రభుత్వంలో అవేమీ లేకుండా వ్యవసాయం యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది. రైతు భరోసా వేయడం మొదలు పెట్టి కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేయడం జరిగింది. ఇంత తక్కువ కాలంలో రైతు భరోసాను పూర్తిగా వేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇద తొలిసారని అన్నారు.
ఈ నెల 16న మొదలు పెట్టి 24 తారుఖున పూర్తి చేయడం జరుగుతోంది. అదే రోజున రాష్ట్రంలోని రైతు వేదికల వద్ద రైతులను సమావేశ పరుస్తాం. ప్రభుత్వం తరపున సచివాలం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర మంత్రులంతా వారిని ఉద్దేశించి సందేశాన్న ఇస్తారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనను అనుసరించి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేసింది కావున.. అన్ని మండల కేంద్రాల్లో మండల కమిటీల ఆధ్వర్యంలో కేవలం 9 రోజుల్లో కోటిన్నర ఎకరాలకు సుమారు 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను అందించిన విషయాన్ని వివరిచాలి. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కోరుతున్నా అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయాలంటే ప్రజలకు అసహ్యం

## టీఆర్ఎల్‌డీ నిరాహార దీక్షలో ఎంపీ ఆర్ కృష్ణయ్య వ్యాఖ్య



















**హైదరాబాద్ -జూన్ 23(నవభూమి ప్రతినిధి):జూన్ 23(నవభూమి ప్రతినిధి):**ఓనీతివంతమైన రాజకీయాలు మాత్రమే వ్యవస్థను బతికిస్తాయని, నేటి రాజకీయాలపై ప్రజలు అసహ్యం పెంచుకుంటున్నారని, ఎమ్మెల్యే కావాలంటే 40, ఎంపీ కావాలంటే వందల కోట్లు ఖర్చుపెడుతూ పనుల కోసం వచ్చిన జనాన్ని రాబందుల్లా పీక్కు తింటూ రాజకీయాలను కొందరు నాయకులు భ్రష్టు పట్టిస్తున్నారని రాజ్య సభ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో తెలంగాణ ప్రభుత్వ సర్కారు తీరును నిరసిస్తూ 3 ప్రధాన సమస్యలపై %-%తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ ఒక దీక్షా కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్ కృష్ణయ్య దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. రాష్ట్రంలో కొనసాగుతునం రాజకీయ అవినీతిపై మండిపడ్డారు. సేవకు మాత్రమే పరిమితమైన రాజకీయంలో నేడు వ్యాపారులు, సంపన్నులు చొరబడి ఈ వ్యవస్థను వ్యాపారంగా మార్చారని అన్నారు. గతంలో భూస్వాములను రాజకీయంలోకి రాకుండా ప్రజలు అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. గత గవర్నమెంటు లో వారు 100ల కోట్లు సంపాదించుకుంటున్నారు, మేమేమన్న తక్కువ అన్నట్లు నాయకులు పోటీపడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు . ముఖ్యమంత్రి దీనిపై దృష్టి సారించి పటిష్ట చర్యలు తీసుకుంటే గొప్పవ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని, లేకుంటే అవినీతిని ప్రోత్సహించిన వాడిగా దోషిగా నిలిచిపోతాడని కృష్ణయ్య పేర్కొన్నారు. నేడు అవినీతి బహిరంగమైందని, ఉత్తర భారత దేశంలో పది లక్షలు ఖర్చయ్యే రాజకీయ పోటీకి ఇక్కడ కోట్లు ఖర్చు పెడుతున్నారంటే రాజకీయ దిగజారుడుతనం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. అవినీతిపై యుద్ధం ప్రకటిస్తూ టీ ఆర్ ఎల్డీ అధ్యక్షులు దిలీప్ కుమార్ ఒక సామాజిక బాధ్యతను భుజాన వేసుకోవడం అభినందనీయమన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009 లో చట్టం అయిన విద్య హక్కు చట్టాన్ని ఈ రాష్ట్రంలో నేటికీ అమలుకు నోచుకోకపోవడం అతంత బాధాకరమన్నారు. అంతకుముందు మాజీ మంత్రి విజయరామారావు మాట్లాడుతూ ... కీలకమైన రాజకీయ అవినీతి వ్యవహారాన్ని ఒక అంశంగా తీసుకుకొని దీక్ష చేయడం అభినందనీమని, నీతివంతమైన పాలనా అని చెప్పి అధికారం లోకి వచ్చి అవినీతిని కాంగ్రెస్ పార్టీ భారతం పట్టాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందన్నారు. ఆరుగాలం కష్టపడే రైతుకు విత్తనాలు నకిలీవా? నాణ్యమైనవా అన్న విషయం తెలీదని, దాన్ని గుర్తించి రైతుకు మంచి విత్తనాలు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కానీ రేవంత్ సర్కార్ దాన్ని మరిచి రైతును కష్టాల సుడిగుండంలోకి నెట్టిందన్నారు. నిజానికి అన్ని పార్టీలు ఈ సమస్యపై స్పందించాలి. కానీ తన బాధ్యతగా టీ ఆర్ ఎల్డీ బాధ్యత తీసుకొని ధర్నా చేయడం అభినందనీయమన్నారు. మొన్న జరిగిన పాకిస్థాన్ యుద్ధంలో జవాన్లు దేశ పౌరులకు కల్పించిన నమ్మకంలా పాలకులు నిర్బంధ విద్య వ్యవహారంలో చూపించాల్సిన అవసరముందని, దురదృష్టవశాత్తు కాంగ్రెస్ సారధ్యంలోని యూపీఏ 2 సర్కార్ చేసిన చట్టాన్ని అదే కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోవడం హాస్యాస్పదమన్నారు. పాత్రికేయులు తెలంగాణా విఠల్ మాట్లాడుతూ... ఇక్కడ దీక్షలో తీసుకున్న అంశాలు కీలకమైనవన్నారు. దేశంలో ప్రతి ఏటా వ్యవసాయ భూమి 20 రియల్ ఎస్టేట్ పంజాలో చిక్కుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ... అన్నం పెట్టె భూమాత నిరంతరం బక్కచిక్కుతుంటే తెలివిలేని పాలకులు పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఇక రైతుకు నిరంతరం నష్టాలు వెంటాడుతూనే ఉన్నాయన్నారు. రైతులు , విద్యార్థుల కృషితో వచ్చిన తెలంగాణ స్వరాష్ట్రంలో వీరి పట్ల చిన్నచూపు ఆగలేదన్నారు. రేవంత్ రెడ్డి తీరు , ఆహార్యం ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు లేదని మండిపడ్డారు. రేవంత్ గుంపు మేస్త్రీకి పనికిరాడని తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ.. గెలిపించిన కొడంగల్ రైతులనే బేడీలు వేయించారని, వీరు పాలకులే కాదన్నారు, ప్రభుత్వంలో ఉన్నవారంతా మాఫియా పోలిన వారే ఉన్నారన్నారు. అంతేగాక సేంద్రియ వ్యవసాయ విధానం అత్యవసరమైనా, దాన్ని పట్టించుకోకపోవడం వారి పాలన వైఫల్యానికి నిదర్శమన్నారు. అలానే విద్యా హక్కు చట్టం పట్ల రేవంత్ సర్కారు విధానం మూగనోము కొనసాగిస్తోందన్నారు. నేషనల్ పొలిటికల్ జస్టిస్ సంస్థ చైర్మన్ నారగోని దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంపై బలమైన పాత్ర పోషించిన దిలీప్ కుమార్ అవినీతిపై పోరు ఎంచుకోవడం సంతోషం అన్నారు. దేశంలో మార్పుకోసం, అంబెడ్కర్, కాన్షీరాం లాంటి అనేకమంది గొప్ప వ్యక్తులు మాదిరే ఇక్కడ దిలీప్ కుమార్ కృషి కూడా చాలా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయని చటం లేదు, ఇవ్వని హామీ లేదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని చంకన పెట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ విద్యాహక్కు చట్టం ఆచరణకు ఎందుకు చొరవ తీసుకోలేదన్నారు. చౌదరీ చరణ్ సింగ్ వారసత్వమున్నటీఆర్ ఎల్డీ రానున్న కాలంలో మరిన్ని ఉద్యమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టీఆర్ ఎల్డీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ అవినీతి మాత్రులున్నా ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే తీసుకోకపోతే ఈ అవినీతి అంశంపై గవర్నర్ ను కలుస్తామని హెచ్చరించారు. అలానే నకిలీ విత్తనాల సమస్య, విద్య హక్కు చట్టం అమలుపై ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. పుష్కర కలం దాటినా సామాజిక తెలంగాణ రాలేదని, ఆవిషయాన్ని తెలంగా ఉద్యమంలో పాల్గొన్న పార్టీ జాతీయ అధ్యక్షులు జయంత్ సింగ్ ఇటీవల రాష్ట్ర పర్యటన సందర్భంగా సామాజిక తెలంగాణ రాలేదన్న వాస్తవాన్ని వెల్లడించారన్నారు. పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు 25 శాతం ఉచిత విద్య అందించాలన్న చట్టం ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. అలానే వ్యవసాయాన్ని కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చూడాలని, ప్రకృతి వ్యవసాయం ప్రతి రైతు ఆచరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఎస్సీ హెచ్ రంగయ్య మాట్లాడుతూ... రానున్న రోజుల్లో సేంద్రియ ఆహార ఉత్పత్తులకే డిమాండ్ ఉంటుందని, ఆ దిశగా రైతును సమాయత్తం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, 100 శాతం రాయితీ ప్రతి రైతుకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే మరో రైతు విపత్తుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇంకా పలువురు వక్తలు కార్యక్రమంపై అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర సిద్దార్ధ మాదిగ , ఏపీ కాపునాడు నాయకులూ వేల్పూరి శ్రీనివాసరావు

## శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థపాకుడు డా. శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పాత బస్తిలో మొక్కలు నాటడం జరిగింది. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి మొక్కలు నాటారు.ఈ సందర్భంగాటీ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భరతమాత ముద్దుబిడ్డ.. జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆ మహనీయునికి శతకోటి వందనాలు తెలియజేస్తూ చెట్లు నాటడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికి ఉపాధిని కల్పిస్తూ ఎదగాలి : మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఫెహు ఫిన్ టెక్ కార్యాలయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంచుకున్న వ్యాపారంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. నలుగురికి ఉపాధిని కల్పిస్తూ, లాభాలను గడించాలన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధిలోకి రావాలని నిర్వాహకులు రాజగోపాల్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆనంధ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాష్ట్రా కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, మాజీ ఎంపీటీసీ రాజు, మున్సిపల్ నాయకులు దిననాధ్, తాహీర్, యువజన నాయకులు రామ్ గోపాల్, బషీర్, ఇమ్రాన్, బంగారిగళ్ల ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

## పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి :**ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు గల ఆటో కార్మికుల కోసం లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ మూలంగా స్థానికంగా ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆటో డ్రైవర్లు ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తెలిపారు. ఉచిత బస్సు మూలంగా గిరాకీలు తగ్గడంతో పాటు ఆటో స్టాండ్ లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం పోలీసులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆటో యూనియన్ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆటో స్టాండ్ స్థలం కోసం పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బిహెచ్ఇఎల్ చౌరస్తాను పరిశీలించారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లై ఓవర్ కింద మూడు పిల్లర్ల మధ్యన ఆటో స్టాండ్ కోసం స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ ఆదేశించారు. సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి వారం రోజుల్లోగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. ట్రాఫిక్ ఆంక్షలు, ఉల్లంఘనల పేరుతో ఆటో డ్రైవర్లను ఇబ్బంది పెట్టకూడదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ఆటో డ్రైవర్లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ డిఈ రామకృష్ణ, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ట్రాఫిక్ సిఐ విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రాపురం సిఐ జగన్నాథ్, నగేష్ యాదవ్, ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి :**పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ బస్తి లో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించిన సీఐ రవీందర్ రెడ్డి





**పఠాన్ - నవభూమి ప్రతినిధి:** మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్ఫలితాల గురించి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి అవగహనా కల్పించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతియొక్కరి పై ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాద్యతగల పౌరులుగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ దశరథ, కిష్ట రెడ్డి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పుందరికం,పోలీస్ సిబ్బంది , తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరు పెట్టడాన్ని స్వాగతించిన కార్మిక నేత కర్క నాగరాజు

**కూకట్ పల్లి, జూన్ 23( నవభూమి ప్రతినిధి):** గచ్చిబౌలిలో నిర్మితమైన ఫ్లైఓవర్‌కు దివంగత కార్మిక నేత, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేత పి. జనార్దన్ రెడ్డి (పీజేఆర్) పేరు ఇవ్వడాన్ని కార్మిక సంఘాల నాయకులు హర్షంగా స్వాగతిస్తున్నారు. ఈ నెల 28న ప్రారంభించనున్న కొండాపూర్, గచ్చిబౌలి ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరు పెట్టడాన్ని పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గరిబోళ్ల బిడ్డ పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు అపూర్వమైనవన్నారు. 1995లో కేవలం 26 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రతిపక్ష నేతగా ఉంటూ సీఎం చంద్రబాబునాయుడిపై ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఎలూరు స్కాం, ఇమాక్స్ థియేటర్



ల్యాండ్, ముల్కీ నిబంధనలు, 610 జీవో, పోతిరెడ్డిపాడు, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ మెట్రో ట్రైన్ వంటి అనేక అంశాలపై పోరాడారని గుర్తు చేసారు. పీజేఆర్ అంటేనే హైదరాబాద్ గుర్తుహైదరాబాద్ అంటే పీజేఆర్%ొ% పీజేఆర్ అంటే హైదరాబాద్ అన్నంత స్థాయిలో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని.తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయన సేవలను విస్మరించినా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు న్యాయం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ%ొ%పీజేఆర్ పట్ల ఉన్న గౌరవం ఈ నిర్ణయం తో ప్రతిబింబించిందన్నారు.